ప్రజాశక్తి

ఆదివారం 15 అక్టోబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

నేటి నుండి దసరా ఉత్సవాలు

- పట్టువస్త్రాలు సమర్పించిన సిపి దంపతులు
- 9 గంటల నుండి దర్శనం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో రెండో అతి పెద్ద దేవాలయంగా పేరుగాంచిన విజయవాడ కనక దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 15 నుండి 23వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో దసరా ఉత్సవాలను నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వినాయకుని గుడి వద్ద నుండి ప్రారంభమయ్యే మూడు క్యూలైన్ల వద్ద, ఘాట్ రోడ్డులోని గోపురం వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. 15న (మిగతా 6లో)

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సిఎం విశాఖ వెళ్లి ఉద్ధరించేదేమీలేదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

వార్త మెయిన్‌లో



ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బాలుడి మతదేహాన్ని సందర్శిస్తున్న ఎంఎల్ఎ రమేష్ బాబు; మృతుడు సిద్ధార్థ (పాతచిత్రం)

పండగపూట విషాదం

- కెఇబి కెనాల్లో పడి బాలుడు మృతి
- ఈతకు దిగిన మరో బాలుడు గల్లంతు
- ప్రమాదం నుండి బయటపడిన మరో ఇద్దరు బాలురు

ప్రజాశక్తి - అవనిగడ్డ : దసరా పండుగపూట విషాదం నెలకొంది. కృష్ణాజిల్లా అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని శీతాయలంక వద్ద కెఇబి కెనాల్‌లో శనివారం ఈతకు దిగిన ఇద్దరు బాలురు గల్లంతయ్యారు. శీతాయలంక సింహాద్రి కాలనీకి చెందిన నలుగురు బాలురు వల్లమల భరత్(14), ఆవుల సిద్ధార్థ(12) (మిగతా 6లో)

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామపంచాయతీలో డ్రైనేజీల్ని ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారి జయచంద్ర గాంధీ అన్నారు. శనివారం మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారి జయచంద్ర గాంధీ శానిటేషన్ పరిశీలించారు. గ్రామపంచాయతీలో బ్లీచింగ్ చల్లాలని, మురికి నీటిని,నిలవ లేకుండా చేసుకోవాలని, ఇంటి పరిసరాల ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎస్సీ ఏరియా, ఎస్టీ ఏరియా ఓసి ఏరియా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సీతమ్మ, జడ్పిటిసి సభ్యులు దేవమణి శ్రీనివాస్, గ్రామ నాయకులు భూక్యా రాజా, పంచాయతీ కార్యదర్శి షేక్ ఇమామ్ సాహెబ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నారా చంద్రబాబు నాయుడిని అక్రమ అరెస్టు ఖండిస్తూ, ఆరోగ్యం త్వరగా మెరుగు అవ్వాలని కోరుకుంటూ నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులందరికీ పండ్లు పంపిణీ చేశారు. అంకమ్మ తల్లి దేవాలయంలో నందిగామ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నందిగామ పట్టణ అద్యక్షుడు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, ఎంద్రపల్లి శ్రీనివాసరావు, కొండూరు వెంకటరమణ, కత్తురాజు శ్రీనివాస చారి, పంగ సతీష్, షేక్ కాజా, షేక్ ఇమామ్ జానీ, కోటరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడికి దూరమైతే బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : వికాస్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దీప్తి తుమ్మూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత యువత సెల్‌ఫోన్‌కి అడ్డిక్ట్ అయ్యి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారు ఎదుర్కొంటున్నటువంటి టెన్షన్, , భయాందోళనలు పోగొట్టుకోవడం కోసం కొన్ని ప్రక్రియలతో పాటు బ్రీతింగ్ ఎక్సర్‌సైజస్ తన్య క్రియా ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్ ఎన్. కీర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే అన్ని విషయాలపై పట్టు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్ కిషోర్ బాబు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక నూజివీడు రోడ్‌లోని మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శనివారం ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లను ప్రారంభించారు. నూజివీడు రోడ్‌లోని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మోస్ట్ గౌరవాధ్యక్షులు కాటమనేని వెంకటేశ్వర రావు ఈ క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గం అవలంబించకుండా సెలవుల్లో స్వచ్ఛంద సంస్థలు ద్వారా అందించే క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోస్ట్ ఉపాధ్యక్షులు అరసుమెల్లి విటలబాబు, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, మోస్ట్ సభ్యులు సూర్యనారాయణ, దొనకా ప్రసాద్, భాను, జమిలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత భోజనం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో భాగంగా మృతుల కుటుంబాలకు కూడా భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అమలు చేస్తున్నారు. పట్టణంలోని ధనంబోర్డుకు చెందిన గుండా అనురాధ మరణించారు. స్పందించిన ఉదయభాను రాజన్న ఉచిత భోజనశాల నిర్వాహకులు జీవీడీ ప్రసాద్, పి.ఎ.ప్రసాద్‌లతో మాట్లాడి రాజన్న క్యాంటీనులో దాదాపు 100 మందికి భోజనాలను అందజేశారు.

మూడో రోజూ పాదయాత్ర

ప్రజాశక్తి- నందిగామ : మంద కృష్ణ మాదిగ పాదయాత్రకు సంఘీభావంగా ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ కూచిపూడి సత్యం మాదిగ ఆధ్వర్యంలో పొక్కునూరు, కొడవీటికల్లు, కొండపేట మీదుగా పున్నవల్లి వరకు ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు పాదయాత్ర శనివారం మూడవ రోజుకు చేరింది. ఈ పాదయాత్రలో ఎన్టీఆర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోటేశ్వరరావు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ నందిగామ నియోజకవర్గ కన్వీనర్ మార్కపూడి రామారావు , కో కన్వీనర్ మంద యాకోబు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన తప్పనిసరి

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ : ప్రాణం చాలా విలువైనదని, తమపై ఆధారపడిన కుటుంబం కోసం ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 32వ డివిజన్ రామలింగేశ్వరపేటలోని ఓ ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణితో కలిసి ఆయన పాల్గొన్నారు. బాల్యం నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. అలాగే రోడ్డుపై ప్రయాణించే సమయంలో సిగ్నల్ లైట్లను ఫాలో అవ్వాలని, ఎదుటి వాహనాలను ఓవర్ టేక్ చేయడం వంటివి చేయకూడదని సూచించారు. నిర్లక్ష్యం, అతివేగం అనర్థానికి దారితీస్తుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించి క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలన్నారు. హెల్మెంట్ ధరించి వాహనం నడపడం వల్ల అనుకోని పరిస్థితిలో ఎలాంటి ప్రమాదం వాటిల్లినా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చన్నారు. నగరం నానాటికి విస్తరిస్తున్న తరుణంలో పెరుగుతున్న జనాభాను దష్టిలో పెట్టుకుని.. సెంట్రల్ ప్రాంతంలో ట్రాఫిక్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 24 మంది ఎంపిక

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్‌లో కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థుల కు ఉపాధి అవకా శాలకు ఎంపికయ్యారని కళాశాల పాలకవర్గ కార్యదర్శి కె.రామ్మో హన్ రావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ట్రూ ఫైలర్ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు కళాశాలలో బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో 24 మందిని కంపెనీ తరుపున మేనేజ్మెంట్ ట్రైనీ అసోసియేట్‌గా ఉపాధి అవకాశాలకు ఎంపిక చేశారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ కరెస్పాండంట్ కె.రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి ప్లేస్ మెంట్ కోర్డి నేటర్ బి.రామా రావు ఆయా విభాగాల అధిప తులు, అధ్యాపకు లు అభినందించారు.

ఎంపికైన అమ్రిత సాయి కళాశాల విద్యార్థులు

ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం

విష్ణుకు దసరా ఆహ్వానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఈనెల 15 నుండి 23వ తేదీ వరకూ జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శనివారం సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణుని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామారావు కలిసి, వేదపండితులచే వేదాశీర్వచనం అనంతరం శ్రీ అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవములు-2023 ఆహ్వాన పత్రికను అందజేశారు.

చివరి భూములకూ నీరివ్వాలి


నందిగామ-అనాసాగరం వద్ద పంట కాలువలను పరిశీలిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు, రైతులు

ప్రజాశక్తి - నందిగామ : శనగపాడు సప్లయ్ ఛానల్ ద్వారా అనాసాగరం, నందిగామ గ్రామాల చివరి భూములకు వారబంధీ పద్ధతిన సాగునీరిచ్చి రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు డిమాండ్ చేశారు. శనివారం నందిగామ, అనాసాగరం గ్రామాల పరిధిలోని శనగపాడు సప్లయ్ ఛానల్ కాలవలపై రైతు సంఘం నాయకులు పర్యటించారు. చివరి భూములకు సాగు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శనగపాడు, వెంకటాపురం పరిధిలో 90కు పైగా మోటార్లు పెట్టుకుని తడిసిన పొలాలకే పదే పదే సాగు నీరు పెట్టుకోవడం వల్ల అనాసాగరం, నందిగామ చివరి భూములకు సాగు నీరు రాక మాగాణి, పత్తి, మిర్చి పంటలకు ఎండిపోతున్నాయని, రైతులు యకరానికి 25 వేల నుండి 30 వేల రూపాయిల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు కర్రి వెంకటేశ్వరరావు, రైతు లు కనగాల వెంకటనారాయణ, కనగాల శ్రీను, గాది కొండ, పలువురు రైతులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: దేవాలయాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. దానిలో భాగంగా శనివారం ఉదయభాను కషితో శ్రీవాణి ట్రస్టు ద్వారా గౌరవరం గ్రామా దేవాలయానికి మంజూరైన 7 లక్షల రూపాయలు, భీమవరం గ్రామ దేవాలయానికి మంజూరైన 3.33 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆలయ కమిటీ సభ్యులకు, నాయకులకు అందజేశారు. ఉదయభాను కషితో శ్రీవాణి ట్రస్టు ద్వారా ఒక్కొక్క దేవాలయానికి ఇటీవల కాలంలో 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఇప్పటికే దేవాలయం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

చెక్కును అందజేస్తున్న దృశ్యం

పన్నుల వసూళ్లపై టాక్స్ సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పన్నుల వసూళ్ల క్రమబద్ధీక రించడంలో ఏవిధంగా పనిచేయాలనే దానిపై టాక్స్ కాంగ్రెస్ పేరుతో జరిగిన సదస్సు నగరంలో జరిగింది. ఈసందర్భంగా మాపుల్ హైవేస్ సీఈవో అనుప్ వికల్ పాల్గొని పాల్గొని టాక్స్ విధానాలు వసూళ్ల అనే అంశంపై ప్రసంగించారు. జీడీపీ నిష్పత్తి ఏవిధంగా పెంచాలనే దానిపై కూడా ఈసమవేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు నగరంలో వినోద కార్యక్రమాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వినోదభరితమైన కార్యక్రమాలతో అలరిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 15వ తేదీన ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేయనుందని ఛానల్ ప్రతినిధి ఎం.ఎస్.ఈశ్వరన్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రముఖ హీరో సాయి ధరమ్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా పవన్ కల్యాణ్‌తో నటించిన బ్రో సినిమా సాయంత్రం 6 గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు. అలాగే దీనిపై నగరంలో ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారని తెలిపారు. రానున్న కాలంలో కూడా వినోదంతో పాటు విజ్ఞాన కార్యక్రమాలను కూడా ఛానల్ అందించనుందని పేర్కొన్నారు.

పుస్తకావిష్కరణ చేస్తున్న దశ్యం

'మల్లయోధ'పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల క్వారీ ప్రాంతంలో కార్మికులతో కలిసి కవి రచయిత నీలం సర్వేశ్వరరావు 'మల్లయోధ' కవితా సంకలనం ఆవిష్కరణ. చేశారు. ఈ సందర్భంగా రచయిత నక్కా నాగేశ్వర రావు మాట్లాడుతూ స్త్రీల అభివద్ధి పదాన్ని ఓర్వలేని పురుషహంకార సమాజం ఏదో రీతిలో మహిళలపై, చిన్నారులపై లైంగిక దాడులూ, వేధింపులు, అత్యాచారాలకీ ఒడిగడుతున్నారని, ఈ విషమ పరిస్థితి మారాలని అందుకు స్త్రీలు ముందడుగు వేసి భవిష్యత్ సమాజానికి ఆదర్శం కావాలని, ఆశాభావం వ్యక్తం చేశారు.

సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రాప్ స్టార్స్ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ వెంకటేశ్వర దేవస్థానంలో నాలుగు సిమెంట్ బల్లలు శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు రాప్ స్టార్ సభ్యులను అభినందించారు.

చెరువు పనులు పరిశీలిస్తున్న దృశ్యం

అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని చెరువు బజార్‌లో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఊరచెరువు అభివద్ధి పనులను శనివారం రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఊర చెరువు అభివద్ధి పనుల్లో భాగంగా జరుగుతున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఉదయాన్నే వాకింగ్ చేసే వారి సౌకర్యార్థం వారికి ఎటువంటి ఇబ్బందులు లేనివిధంగా సువిశాలంగా వాకింగ్ ట్రాక్ నిర్మించాలని సూచించారు. చెరువు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తన్నీరు నాగేంద్ర, వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పదవీకాలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రస్తుత ధర్మకర్తల మండలి 2 సంవత్సరాల పదవీ కాలం శనివారంతో ముగిసింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివద్ధి పనులు పూర్తి చేసిన ధర్మకర్తల మండలి సభ్యులకు, చైర్మన్ పసుపులేటి రాధాసుబ్రహ్మన్యేశ్వరరావుకు తెలియజేసినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి.జయప్రకాశ్ బాబు కతజ్ఞతలు తెలిపారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో సీతారామపురం యాదవ బజారులో 50, 51 వ బూత్‌లో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రఘు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ప్రతి భారత పౌరుడు పై ఉందని కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రఘు పేర్కొన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం లో "ప్రమాదంలో రాజ్యాంగం-నేటి కర్తవ్యం" అనే అంశం మీద సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రఘు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెద్ద ఎత్తున పెరిగి భారత రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడింద న్నారు. భారతీయులుగా ఈ రాజ్యాంగాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో బిజెపి పాలిత రాష్ట్రాల్లో శాస్త్రీయ దకృథం తీసివేసి ప్రజల మధ్యన

మాట్లాడుతున్న ఆర్. రఘు

అనైక్యతను సష్టించి తన యొక్క మతోన్మాద ఎజెండాతో ముందుకు వెళుతుందన్నారు. ఈ ప్రమాదాన్ని భారతీ పౌరులుగా మనం కలిసికట్టుగా ఎదుర్కోవాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాం గం భారత ప్రజలది, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త జి.వి నాగేశ్వరావు మాట్లాడుతూ పౌరుల హక్కులను పూర్తిగా కాలు రాయబడుతున్నాయని అనేక మానవ హక్కుల నాయకులను ప్రశ్నించే వారిని ఉపచట్టం కింద అరెస్ట్ చేసి చిత్రహింసలు పాలు చేస్తున్నారన్నారు. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడే వారందరినీ జైల్లో వేయడం జరుగుతుందన్నారు. పత్రికా స్వేచ్ఛకు ప్రజాస్వామ్యానికి లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తుందని అందరూ ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ రాజేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, , జిల్లా ఉపాధ్యక్షులు కె. శర్మ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మిరియాల ఆనంద్ బెనర్జీ, మరియు పేటేటీ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పవన్ తదితరులు మాట్లాడారు.

వంద ఎకరాల గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-గుడివాడ : కోతులు బెడత నుండి పంటను కాపాడు కునేందుకు ఓ రైతు తాటి చెట్టుకు నిప్పు పెట్టాడంతో గోవుల ట్రస్ట్‌కు చెందిన 100 ఎకారల గడ్డి వాములు దగ్దం అయిన సంఘటన మండలంలోని రామనపూడిలో చోటు చేసుకుంది, శనివారం గోసేవా ట్రస్టు చైర్మన్ వావిలాల ఉమాపతి, పిన్నమనేని చంటిబాబు, జోస్యుల కళ్యాణ్, వాసు, ఎం.మాధవరావు, డి.ప్రసాద్‌లు తెలిపిన వివారల ప్రకారం కోతులను తరమడానికి గుడివాడ మండలం రామనపూడి శివారులో ఓ రైతు తాటి చెట్లుకు నిప్పుపెట్టారన్నారు. ఆ మంటలు గాలికి ఎగిసిపడి పక్కనే ఉన్న శ్రీ కామాక్షి ఏకామ్రేశ్వర గోమాత సేవక సత్సంగ్ ట్రస్ట్‌కు చెందిన సుమారు వంద ఎకరాల భారీ గడ్డి వాములు తగలబడి లక్షల విలువైన పశుగ్రాసం మంటలపాలైందన్నారు. 300 ఆవులతో గోశాల నడుస్తోందన్నారు. సంఘటన తెలుసుకున్న ఫైర్ సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఫైర్ సిబ్బంది మంటలు వ్యాపించకుండా నిరోధించడంతో భారీ అగ్నిప్రమాదం, ఆస్తి నష్టం తప్పిందన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : ఈ నెల 16 తేదీన గన్నవరం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. సోమవారం ఉదయం10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు కష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ పరిక్షలు, ఈ ఎన్టీ వినికిడికి సంభందించన్న డాక్టర్స్ కూడా వస్తారన్నారు. టెస్టులు నిర్వహిస్తారని, రిటైర్డ్ ఉద్యోగులు తమ ఐడి కార్డును తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బి కొటేశ్వరవు, షేక్ ఆదాంవల్లి సాహెబ్,బి వి కష్ణారావు,ఎస్ వెంకటేశ్వరవు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-గుడివాడ : ఏలూరురోడ్‌లో గల కోర్టు సముదాయం వద్ద జరిగిన శ్రీవిఘ్నేశ్వరస్వామి వారి నవరాత్ర మహోత్సవాల్లో అత్యంత వైభంగా నిర్వహించిన బార్ అసోసియేసన్ సభ్యులు శనివారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం రోడ్డులోని పాత కోర్టు భవణం వద్ద భారీ అన్నదాన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమారాధనను న్యాయమూర్తులు జి.సుబ్ర మణ్యం, కె.నాగలక్ష్మీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేసన్ అధ్యక్షా, కార్యదర్శులు తుమల్లచర్ల శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటరమణ, ఉపాధ్యక్షుడు చోరగుడి కుటుంబరావు, సీనియర్ నాయ్యవాదులు కొడాలి హరినాథ్, మురళీ, రఫీ పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడిన ఉద్యోగిపై చర్యలు

ప్రజాశక్తి ఉయ్యూరు : ఉయ్యూరు నగరపంచాయతీ పూర్వపు సీనియర్ అసిస్టెంట్ కె.చెన్నకేశవరావుకు ఒక వార్షిక ఇంక్రిమెంట్ను కట్ చేస్తూ రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డవలప్మెంట్ శాఖ ప్రత్యేక ప్రభుత్వ ముఖ్య కార్యదర్శివై. శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీచేశారు. కె. చెన్నకేశవరావు అనేక ఆర్థిక అవకతవకలు గురించి ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి కి ఫిర్యాదు చేశారు. కె. చెన్నకేశవరావు ఉయ్యూరు నగరపంచాయతీలో ఇంటిపన్ను రిజిష్టరులో షుమారు 70 ఇంటిపన్ను యజమానుల పేర్లను ఉయ్యూరు నగరపంచాయతీ పాలకవర్గంతో సంబంధం లేకుండా పేర్లు మార్చి వేయడం జరిగింది. అప్పటి నగరపంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు చెన్నకేశవరావును సస్పెండ్ చేశారు. మున్సిపాలిటీలోని అవకతవకలపై డైరక్టర్ జనరల్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారి రిపోర్టు ప్రకారం కె. చెన్నకేశవరావుపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ లోకాయుక్తకు పిర్యాదు చేశారు. అవకతవకలపై గుంటూరు మున్సిపల్ శాఖ రీజినల్ డైరక్టర్‌బి. శ్రీనివాసరావును ఎంక్వయిరీ అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఆరోపణలు రుజువుకావడంతో కె.చెన్నకేశవరావు కు వార్షిక ఇంక్రిమెంట్ కట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ సుందరీకరణ కోసం 2,900ల రోజులకు పైగా కషి చేస్తున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు ఆదర్శనీయులని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యన్నారాయణ (నానీ) అన్నారు. శనివారం స్థానిక జాతీయ రహదారికి ఇరువైపులా నూకలవారిపాలెం రోడ్డు వరకు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీఆర్కే ప్రసాద్, డాక్టర్ తరిగోపుల పద్మావతి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో నానీ అతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు ఆదర్శనీయులు అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడుని కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణబారత్ ట్రస్టులో భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడును శనివారం మాజీ మంత్రి , పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, కైకలూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బికెఎం నాని లు మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు అరెస్టు తర్వాత జరిగిన పరిణామాలపై కాసేపు మాట్లాడారు.

పవన్ కల్యాణ్‌పై విమర్శలు తగదు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్రంలో నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర అభివద్ధి కుంటుబడిందని, నాయకులు దీనిపై దష్టి సారించాలని జనసేన నాయకులు బండి రామకష్ణ హితువు పలికారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయము లో విలేకరుతో బండి రామకష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల ప్రస్తావన తప్పితే రాష్ట్ర అభివద్ధిపై ఏమాత్రం అవగాహన లేదని, ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయని నియంత ప్రభుత్వంలో పరిశ్రమ స్థాపనకు ఎవరు ముందుకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గడ్డం రాజు,వంపుగడవల చౌదరి, మైఖేల్ జనసేన నాయకులు పాల్గన్నారు.

రైతుబజారు వ్యవస్థలో సంస్కరణలు : మంత్రి

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలోని సన్న, చిన్నకారు రైతుల ప్రయోజనాలను దష్టిలో పెట్టుకొని రైతు బజార్ల వ్యవస్థలో నాడు నేడు తరహాలో సంస్కరణలు తెస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎ. పి.ఐ.ఐ.సి. కాలనీలో రైతు బజార్ల కార్య నిర్వహణ అధికారి నందకిషోర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ లతో కలిసి ఆయన రూ. 90 లక్షల ఖర్చుతో నిర్మించిన దుకాణాలకు రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 103 రైతు బజార్లలో 2,354 దుకాణాలు రైతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మరొక 12 రైతు బజార్లు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. నగరంలో మరొక రెండు రైతు బజార్లు నిర్మించేందుకు కార్యాచరణ ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. ఖరీఫ్ వ్యవసాయ సాగు కోసం ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు ఆర్.బి.కెల ద్వారా పంపిణీ చేసేందుకు అవసరమైన ఏర్పాటు చేసిందన్నారు. రైతుల కూడా విత్తనాలను ఆర్బికెల ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే ప్రత్యేక ప్రతిభావంతులకు, ప్రభుత్వ సంస్థలకు, బలహీనవర్గాలకు ప్రత్యేక కేటాయింపులు చేస్తోందన్నారు. అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ కే శ్రీనివాస్ , డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ బాబు, లావణ్య ఉన్నారు.

దుకాణాలు ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్థానిక మల్కాపట్నం కు చెందిన బోకినాల సాల్మన్ కుమారుడు మనోజ్ కుమార్ గత వారాల క్రితం ప్రమాదవశాస్తూ కరెంటు షాక్ కు గురై, ఎడమ చేయి మోచేతే వరకు కోల్పోవటమే కాకుండా, తన శరీరం మొత్తం గాయాలు పాలై ,కొన్ని వారాలుగా విజయవాడ అను హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని,వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న బెరక మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ తన బందంతో అను హాస్పటల్లో ఉన్న మనోజ్ కుమార్ ను పరామర్శించి వారి పరిస్థితిని చూచి వారికి ఆర్థికంగా 45 వేలు తక్షణ సహాయం కింద చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి అని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నాగిశెట్టి డానియల్ కొడాలి చిన్న కొండేటి రాజేష్ గారు, పల్లి శామ్యూల్ రాజు ఉన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

ఉప్పల భాస్కరరావుకు నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం ఘంటసాలపాలెం గ్రామంలో ఉప్పల భాస్కరరావు 22వ వర్ధంతి సందర్భంగా ఘంటసాలపాలెం లోని పాల కేంద్రం వద్ద శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రసాద్, వాకా రామచంద్ర రావు, మల్లంపల్లి హేమాద్రి, వేమూరి రామమోహనరావు, గోరుముచ్చు భాస్కరరావు, గోరుముచ్చు వెంకటేశ్వరావు, వీర రాఘవులు, కొల్లూరి రాజారావు, కొల్లూరి బాలకష్ణ, వేములపల్లి రంగారావు, బోయపాటి నరసింహారావు తదితరులు పాల్గొని భాస్కరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : వీరవల్లి టీడీపీ అధ్యక్షుడు లంక సురేంద్ర మోహన బెనర్జీ ఇంటి ఆవరణలో అనుహాస్పిటల్స్, అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 9గంటల నుండి ప్రారంభమయ్యే శిబిరంలో నరములు, గుండె, క్యాన్సర్ వైద్య పరీక్షలతో పాటు ఎకో, ఈసీజీ, తదితర అత్యాధునిక 'పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా జాలాది రాజారావు వర్ధంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ కవి రచయిత కీర్తిశేషులు జాలాది రాజారావు వర్ధంతి కార్యక్రమం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో డిసిఎం లలిత కళా సమితి కార్యదర్శి కోనపురెడ్డి చంద్రశేఖర్ జాలాది చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రీ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు,మాచవరం ఆదినారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ చంద్ర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రత్యేక వాహనాలు

ప్రజాశక్తి-విజయవాడ : విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధులకు నగరపాలక సంస్థ కార్యాలయం, భవాని ఘాట్ వద్ద ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేది నుండి 23వ తేది వరకు ఇంద్రకీలాధిపై నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి ఉ త్సవాలలో కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేసే విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు భవానిఘాట్, విఎంసి కార్యాలయం వద్ద దేవస్థానం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో తీసుకువెళ్లి దర్శనానంతరం తిరిగి తీసుకువచ్చేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ కావ్య

కీళ్లవాతం ప్రారంభ దశలో గుర్తిస్తే మేలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : "రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనే కీళ్ళవాతం జబ్బుతో ప్రపంచవ్యాప్తంగా 20మిలియన్ల మంది బాధపడుతున్నారని, ఈ కీళ్లవాతం వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందితే బాధలు, అవలక్షణాలు అంతగా ఉండవు " అని ప్రముఖ రుమాటాలజిస్ట్ వైద్యులు ఎన్.కావ్య పేర్కొన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హెూమ్‌లో డా॥సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "రుమటాయిడ్ ఆర్థరైటిస్" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనబడే ఈ కీళ్ళవాతం వచ్చినవాళ్ళు ధూమపానం, మద్యపానం పూర్తిగా మానేయాలని, రోజూ వ్యాయామం చేయాలని, మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని, ఎక్కువసేపు నిద్రపోవాలని, వ్యాధులు రాకుండా వ్యాక్సిన్లు తీసుకోవాలని, రక్తపోటు, మధుమేహం ఉన్నవాళ్ళు వాటిని పూర్తిగా అదుపులో ఉంచుకోవాలని అన్నారు. శాఖాహారం ఎక్కువ తీసుకోవాలని, కొవ్వు ఉండే మాంసం తీసుకోకూడదని, కాల్షియం, విటమిన్–డి తీసుకోవాలని అన్నారు. వీలైనంత వరకు ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే మంచి ఫలితాలు కలుగుతాయన్నారు. డాక్టర్ మారు వందన సమర్పణ చేసారు. సభలోని పలువురు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

నేటి నుండి సాఫ్ట్ టెన్నిస్ జూనియర్ నేషనల్స్

ప్రారంభించనున్న మంత్రి రోజా

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియం తొలిసారిగా 18వ జూనియర్ నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ బాలుర, బాలికల ఛాంపియన్‌షిప్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ టోర్నమెంట్ అక్టోబర్ 15 నుండి 19 వరకు షెడ్యూల్ చేయబడింది. అక్టోబర్ 15 (ఆదివారం) టోర్నమెంట్‌ను పర్యాటక, సాంస్కృతిక, యువజన అభివద్ధి శాఖ మంత్రి ఆర్‌కె రోజా ప్రారంభించనున్నారు. ఇందిరాగాంధీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ జూనియర్ నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ మ్యాచ్‌లను నిర్వహించడానికి సిద్ధంగా ఉంది.

పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలి

ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రతిపక్ష నాయకుడుగా ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.మనోహర్ డిమాండ్ చేశారు. తిరువూరులోని సత్య బిఈడి కాలేజీలో శుక్రవారం రాత్రి యూటీఎఫ్ తిరువూరు మండల విస్తత సమావేశం జరిగింది.

నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతరం యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాయల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పురంశెట్టి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా బాజి, సహాధ్య క్షులుగా ఎం.రవీంద్ర, బి.ప్రమీల, కోశాధికారిగా ఎం. ఏసు పాదంతో పాటు కార్యదర్శులను, జిల్లా కౌన్సిలర్లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాసరావు, మచ్చా శ్రీనివాస్, అపర్ణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని పారద్రోలాలి:డివి.కృష్ణ

మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - మైలవరం : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని పారద్రోలాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కష్ణ పిలుపునిచ్చారు. సిపిఎం మండల విస్తత స్థాయి సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివి కష్ణ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా బిజెపి రెండు కోట్ల ఉద్యోగాలు, జనధన్ ఖాతాలోకి డబ్బులు, నిత్యవసర సరుకులు తగ్గిస్తామని హామీలు ఇచ్చాయని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బిజెపి విఫలమైందని అన్నారు. మణిపూర్ లో హింస జరుగుతుంటే ఎప్పటి వరకు ప్రధాని మోడీ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. ఇజ్రాయిల్ పాలస్తే నాపై దాడి చేస్తుంటే ఇజ్రాయిల్ అధ్యక్షుడితో మోడీ మాట్లాడిన ఫలితంగా ఇజ్రా ఎల్ కు సపోర్ట్ చేస్తూ అమెరికా భాగస్వామ్యం కోసం మోడీ ప్రయత్నిస్తున్నారనివిమర్శించారు. ప్రజల పక్షాన సిపిఎం ఎప్పుడూ పోరాడుతుందని నవంబర్లో విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రక్షణ భేరిలో అన్ని వర్గాల వారు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు సిపిఎం మండల నాయకులు సిహెచ్.సుధాకర్, వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, సందీపం ఇస్సాక్, గురజాల రామారావు, వజ్రాల ధనలక్ష్మి, లంక వెంకటేశ్వరరావు, పత్తిపాటి జ్యోతి పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుపై దుర్భాషలు సరికాదు : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నందిగామ : ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల మధ్యలో ఉండి ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకుడు కర్రి వెంకటేశ్వరరావుపై నందిగామ సొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్ ఫోన్ చేసి దుర్భాషలాడటం సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, నందిగామ పట్టణ కమిటీ సభ్యులు ఖాసింలు పేర్కొన్నారు. శనివారం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సైదులు మాట్లాడుతూ శనగపాడు సప్లై ఛానల్ నందిగామ, అనాసారం గ్రామాల చివర భూములకు సాగునీరు రావడంలేదని రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతు సంఘాల నాయకులు శనగపాడు సప్లై ఛానల్ కాలవపై పర్యటించి రైతులతో కలిసి ఆందోళన చేసినట్లు తెలిపారు. తమ పార్టీ నాయకుడు కర్రి వెంకటేశ్వరరావుకు నందిగామ సొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్ గురువారం రాత్రి ఫోన్ చేసి ఎవరు రమ్మంటే వచ్చారని, నందిగామ నుండి మీకు రావాల్సిన అవసరం ఏమిటంటూ దుర్భాషలాడారని అది సరికాదని అన్నారు. ఇప్పటికైనా పాములపాటి రమేష్ విజ్ఞతతో ఆలోచించి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ ప్రజాసమస్యలు రైతాంగ సమస్యలపై సిపిఎం పార్టీ గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని, సాగునీరు లేక రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చేస్తుంటే రమేష్ ఫోన్ చేసి ఇలా మాట్లాడటం సరికాదన్నారు.

కెవిపిఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

వేడుకల్లో కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని తోర్రగుంట పాలెంలోని ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ చేపల దుఖాణం వద్ద శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 25 వసంతాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జెండాను మండల అద్యక్షుడు ఆదిమళ్ళ అబ్రహం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని దళితులపై దాడులు జరిగాయని అన్నారు. అంటరానితనం, కుల వివక్షను రూపుమాపాలని, ప్రభుత్వ పరిశ్రమలను కాపాడుకోవాలని, భూమిని పంచాలని, విద్య, వైద్యం ప్రభుత్వ అజిమాయిషిలో ఉండాలని, రిజర్వేషన్లు అమలు, రాజ్యాంగ హక్కులను కాపాడుకొనేందుకు దేశవ్యాప్తంగా దళిత ప్రజలు, వ్యవసాయ కూలీలు వేలాదిగా డిశంబర్ 4వ తేదీ గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల నుండి ప్రజలు కదలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా సంతకాలు చేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడల కార్యదర్శి పి.సిల్వరాజు, ఉపాదక్షులు జె వెంకటరావు, కె వెంకయ్య, వై ప్రభుదాసు, సిహెచ్ తిమోతి, సహాయకార్యదర్శులు కరిసే మధు, వి ప్రాన్సెస్, తదితరులు పాల్గొన్నారు.

విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి

మాట్లాడుతున్న సిపి

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల 15 నుంచి 23 వరకు జరుగుతున్న దసరా ఉత్సవాల వేడుకలను మరింత సమర్ధవంతంగా బందోబస్తు విధులను ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిర్వర్తించాలని నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా ఆదేశించారు. దసరా బందోబస్తు సందర్భంగా వివిధ జిల్లాల నుండి విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి శనివారం మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని లయోలా ఆడిటోరియం గ్రౌండ్స్‌లో నిర్వహించిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా దసరా బందోబస్త్ విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు , సలహాలను అందించారు. ఈ సందర్భంగా నగర సి.పి మాట్లాడుతూ... విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా ఉత్సవాల వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా తెలంగాణా,కర్నాటక ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారన్నారు. నగరానికి విచ్చేసే భక్తులు , యాత్రికుల భద్రత దష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు.

బిసిసిఐ అండర్ -19 క్రికెట్ టోర్నీ

విజయవాడ అర్బన్ : వినూ మాన్కడ్ బాలుర అండర్ 19 వన్డే టోర్నమెంట్ మ్యాచ్లు లో భాగంగా మంగళగిరి ఎ సి ఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా బెంగాల్, ఢిల్లీ జట్లు తలపడ్డాయి. విజయవాడ సమీపంలోని మూలపాడు లోని డివిఆర్ గ్రౌండ్ వేదికగా మహారాష్ట్ర, హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. అలాగే ములపాడు సిపి గ్రౌండ్ లో ఉత్తరాఖండ్, మేఘాలయ జట్లు తలపడ్డాయి. మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా తలపడిన బెంగాల్, ఢిల్లీ జట్లలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగిన బెంగాల్ జట్టు 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 244 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన ఢిల్లీ జట్టు గడిచిన 48 ఓవర్లో 5 వికెట్ల నష్టానికి 246 పరుగులు చేసి విజయం సాధించారు. ములపాడు సమీపంలో ఉన్న డి వి ఆర్ గ్రౌండ్ వేదికగా మహారాష్ట్ర జట్టు, హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. మొదటగా టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగింది. గడిచిన 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 247 పరుగులు చేసి 40 పరుగుల తేడాతో విజయం సాధించారు. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన మహారాష్ట్ర జట్టు 49.5 ఓవర్లలో 207 పరుగులు చేసి అల్ ఔట్ అయ్యారు. సిపి గ్రౌండ్ లో ఉత్తరాఖండ్ జట్టు, మేఘాలయ జట్లు తలపడ్డాయి. మొదటగా టాస్ గెలిచిన ఉత్తరాఖండ్ జట్టు బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగింది. గడిచిన 50 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 430 అధిక పరుగులు చేసి 296 పరుగుల తేడాతో రెండో మ్యాచ్ లో కూడా ఘన విజయన్ని సాధించింది.బ్యాటింగ్ బరిలోకి దిగిన మేఘాలయ జట్టు 47.4 ఓవర్లలో 134 పరుగులు చేసి అల్‌ఔట్ అయ్యి ఘోరంగా ఓటమి పాలయ్యారు.

ఎపిసిసి జనరల్ సెక్రటరీగా షేక్ నాగూర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా విజయవాడకు చెందిన షేక్ నాగూర్ నియమితులయ్యారు. ఆల్‌ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కెసి.వేణుగోపాల్, ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సిఫార్సు మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా షేక్ నాగూర్‌ను నియమించారు.

సమస్యలను పట్టించుకోని వెలంపల్లి : జనసేన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొండప్రాంత ప్రజల సమస్యలను పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పట్టించుకోవడంలేదని జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్ విమర్శించారు. శనివారం 47వ డివిజన్ సమన్వయకర్తలు ఎరుపిల్ల కనకరావు, జిల్లెల అనిల్, రాళ్లపుడి గోవిందరావు, చిట్ల సతీష్, ఆకారపు విజయకుమారి మహేష్ పర్యటించారు.

కాకాని హరి రాజీనామా

పెనుగంచిప్రోలు: గ్రామ వైసిపి అధ్యక్షుడు కాకాని హరి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల నుండి గ్రామ పార్టీ అధ్యక్షుడుగా పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను విజయం కోసం కష్టి చేశానని కానీ పార్టీలో మాకు సరైన గుర్తింపు లేకపోవడం వల్ల రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నారాయణ ఈ – టెక్నో స్కూల్ లో శనివారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి వేషధారణ తో ప్రేక్షకులను విధ్యార్థినిలు ఆకట్టుకున్నారు. నందిగామ నారాయణ ఈ – టెక్నో స్కూల్ లో ప్రిన్సిపాల్ కుమారస్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి. విద్యార్థులు తయారు చేసిన దసరా శకటాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జి. యమ్ .హరీష్ , ఆర్.ఐ.పవన్ కుమార్,కో – ఆర్డినేటర్ రోజా రమణి,ఏఓ.శివకష్ణ, అకడమిక్ డీన్ స్వప్న, వైస్.ప్రిన్సిపల్ ముంతాజ్ బేగం, భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ మృతి: నలుగురికి గాయాలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం అనాసాగరం గ్రామం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారి ఫ్లై ఓవర్ పై శనివారం మధ్యాహ్నం డ్రైవర్ నిద్ర మత్తులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు పల్టీ కొట్టడంతో ఒక మహిళ మతి చెందగా, నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు జాబ్ చేస్తున్న ఆదుర్తి శ్రీనివాసరావు కారులో విజయవాడ వెళ్లుచుండగా జరిగిన ప్రమాదంలో శ్రీనివాసరావు భార్య ఆదుర్తి పద్మావతి (45) గాయపడి మృతి చెందారు. కుమారుడు అరనవ్, సోదరి మణి, బావ రమణా రావు, డ్రైవింగ్ చేస్తున్న శ్రీనివాసరావు గాయపడ్డారు.

దేవస్థానంలో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దేవీ కరుమారి అమ్మన్ దేవస్థానంలో కలశశంఖ పంచామతాభిషేకంతో శరన్నవరాత్రి వేడుకలకు అంకురార్పణ జరిగింది. విజయవాడ సీవీఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో శనివారం ఉదయం పీఠం ఆనవాయితీ ప్రకారం ఫెర్రీ సమీపంలో పవిత్ర సంగమం వద్ద 11 మంది మహిళలతో 11 కలశాల్లో కష్ణా, గోదావరి పవిత్ర జలాలు సేకరించి అమ్మవారి శక్తి పీఠానికి తీసుకొచ్చారు.

బిజెపిని సాగనంపితేనే దేశానికి మనుగడ

- ప్రజా రక్షణ భేరీ యాత్రలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

మాట్లాడుతున్న వై.నరసింహారావు

తరిగొప్పలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ప్రజలను కష్టాలకు గురి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి కె.నరసింహారావు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికై, గన్నవరం నియోజక వర్గంలో, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా రక్షణ భేరీ యాత్ర ఉంగుటూరు మండలం లో శనివారం తరిగొప్పుల, చికినాల, బొకినాల, వేంపాడు, మానికొండ మరో ఏడు గ్రామాల్లో కొనసాగింది. పలు గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రజల సమస్యలు ఏమీ పట్టించుకోకుండా కార్పోరేట్ల సేవలో తరిస్తుందన్నారు. ప్రజలను మరిన్న కష్టాలకు గురి చేసి సంపదనంతా అంబానీ, అదానీ, మరికొంత మంది పెద్దలకు దోచి పెడుతుందన్నారు. దేశానికి పట్టెడన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, వ్యవసాయాని రంగాన్ని నిర్వీర్యం చేసే నల్లచట్టాలను తెచ్చిన బిజెపికి పార్లమెంటులో మద్దతు తెలుపుతున్న టిడిపి, వైసీపిలు, బిజెపితో కలిసి ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నాయని, రాబోయే రోజుల్లో స్మార్ట్ మీటర్లు పెట్టి మరింత భారం మోపనున్నాయన్నారు. ఇప్పటికే పెరిగిన పెట్రోలు, డీజిల్, గ్యాస్,నిత్యవసర వస్తువులకు తోడుగా ఇది ప్రజలపై పెనుభారం అయ్యిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఆసరాగా నిలుస్తున్న ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రతి ఏటా బడ్జెట్ లో నిధులలో కోతలు విధిస్తూ ఈ పథకానికి పేదలను దూరం చేసి వారి ఉపాధి పై దెబ్బతీయడానికి కుట్ర జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాల్సిన పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యలపై నిఖరంగా నిలబడి సిపిఎం పోరాడు తుందన్నారు. సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లాకుల వెంకట లక్ష్మణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరావు, ఉంగుటూరు మండల పార్టీ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ.. పాలకుల విధానాలపై ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు కె. రామరాజు, పులి శ్రీనివాసరావు, సలీం, టి.వి. రామ్మోహన్, కె.సీతా రామరాజు, పార్టీ సీనియర్ నాయ కులు పిల్లి రాజారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు కొండలు, ప్రభుదాసు అలపించిన విప్లవగీతాలు ఎంతగానో అకట్టుకున్నాయి.

యువత ప్రతిభను పెంచుకోవాలి : వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి..ఉంగుటూరు (గన్నవరం) : ఆత్కూరు స్వర్ణ భారతి ట్రస్ట్‌లో (మాజీ) ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు 'ది సెవెన్ సీక్రెట్స్ టు సక్సెస్' పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. అనంతరం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ పుస్తక రచయిత అయిన ఎ. పి రాష్ట్ర ప్రభుత్వంలో డైరెక్టర్, ఫైనాన్స్‌గా రిటైర్ అయిన జాలాది రత్న సుధీర్‌ను అభినందిస్తూ భావాలను, అనుభవాలను పుస్తక రూపంలో సమాజంతో పంచుకోవటం ఉత్తమ చర్యగా అభివర్ణించారు.ఈ విధంగా విద్యార్థులలో ప్రతిభను పెంపొందింప చేయటానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని తెలియ చేసారు. టెక్నాలజీ పెరిగి దశ్య మాద్యమాలు అందుబాటులో ఉన్నప్పటికీ, పుస్తక పఠనం ఇప్పటికీ ఉత్తమం అని సెలవిచ్చారు.ఇది విద్యార్థులకు, యువకులకు ఉపయుక్తమైన వ్యక్తిత్వ వికాస గ్రంథమన్నారు.

రాయ్ కుటుంబానికి యార్లగడ్డ పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం : అనారోగ్యంతో ఇటీవల మతి చెందిన వి.కే.ఆర్ కళాశాల రిటైర్డ్ పరిపాలనాధికారి చలసాని రాజారామ్మోహన్ రాయ్(రాయ్) కుటుంబాన్ని గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ పరామర్శించారు. శనివారం ఉదయం గన్నవరం శ్రీనగర్ కాలనీ లోని రాయ్ స్వగహానికి వెళ్లిన ఆయన రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాయ్ భార్య అమ్మణి, కుమారుడు సుధీర్ ను, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవినేని సులోచన, జాస్తి వెంకటేశ్వరావు, జూపల్లి సురేష్, కొమ్మరాజు సుధీర్, వికే ఆర్ కళాశాల విశ్రాంత గ్రంథాలయ అధికారి మానం రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందించడంలో ప్రభుత్వం విఫలం : టిడిపి

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్: వరి పైరు పొట్టకు వచ్చే కీలకదశలో సాగునీరందాకపోవడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నా స్పందనలేని వైసీపీ ప్రభుత్వం రైతులకు సాగునీరం దించడంలో కూడా విఫలమౌతోందని తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు.పెరికీడు వద్ద శనివారం ఏలూరు కాలువను పరిశీలించిన టీడీపీ నాయకులు, రైతులు, తగ్గిపోయిన నీటిమట్టాన్ని చూపిస్తూ అగ్రహం వ్యక్తం చేశారు.రైతు ప్రభుత్వమంటూ ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న వైసీపీ, అరుగాలం శ్రమించే రైతులకు ఏమి చేసిందో తెలియజేయాలన్నారు. ఆర్బీకేల ద్వారా అన్ని సేవలంటూ పండిన పంటను కొనుగోలు చేయడం, సమయానికి నగదు చెల్లించడంలో విఫలమైన వైసీపీ ప్రభుత్వం, ఇప్పుడు పంట పండేదశలో సాగునీరందించడంలో కూడా విఫలమైందని ఏదేవా చేశారు. ఏలూరు కాలువ క్రింద కాకులపాడు, తిప్పనగుంట, కానుమోలు, ఆరుగొలను, తదితర గ్రామాల్లో సుమారు 7వేల హెక్టార్లలో వరి పండిస్తు న్నారని, కాలువలో నీటిమట్టం తగ్గిపోవడంతో మోటర్లు పెట్టినా నీరందించలేకపోతున్నామని రైతులు వాపో యారు. ఇప్పటికైనా అధికారులు సాగునీటి విడుదలను పెంచి పంటలను రక్షించాలని లేని పక్షంలో రైతులతో కలిసి అందోళన చేపడతామని టీడీపీ నేతలు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జర్లపూడి బాబూరావు, తెలుగురైతు కార్యదర్శి, గరిమెళ్ల నరేంద్ర, చెన్నుబోయిన నాగరాజు, ఎనికేపల్లి శ్రీను, కంచనపల్లి రామారావు, బాబూరావు, నల్లిబోయిన గోపాలకష్ణ, యజ్ఞవరపు నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

పిల్లల దంత సంరక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రముఖ వెల్‌నెస్ సంస్థ హిమాలయ కిడ్స్ టూత్ పేస్టును నగరంలోని ఓ హోటల్‌లో శనివారం ఉదయం జరిగిన కార్యక్ర మంలో ఆవిష్కరించారు. ఈ సంధ్భంగా సంస్థ రీజనల్ ప్రతినిధి రాజశేఖర్ మాట్లాడుతూ పిల్లల టూత్‌పేస్టును వారి ఇష్టాలకు అనుగుణంగా మార్కెట్లోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈటూత్ పేస్టు ఆరెంజ్, కూల్ మింట్, బబుల్‌గమ్ వంటి మూడు ఉత్తేజకరమైన రుచుల్లో లభిస్తుందని తెలియచేశారు. సురక్షితమైన దంత సంరక్షణను పిల్లలకు అందించాలనే ఉద్దేశంతోనే ఈపేస్టును రూపొందించినట్లు తెలిపారు. ఇందులో ఎటువంటి అదనపు చక్కెర, కృత్రిమ రుచులు, ప్రిజర్వే టివ్స్ లేవు కాబట్టి ఇది పిల్లల ఆరోగ్యకరమైన నోటి సంర క్షణకు సురక్షితమైనదిగా నిలుస్తుందని తెలిపారు. ఫ్లోరైడ్ రహితమైన ఈటూత్‌పేస్టు పిల్లల నోటి పరిశుభ్రత అవస రాలను తీర్చేందుకు ప్రత్యేకంగా రూపొందించామన్నారు.

తాగు, సాగునీరందించాలని నిరసన దీక్ష

ప్రజాశక్తి-కోడూరు : ఆంధ్ర రాష్ట్రంలో దివిసీమ ప్రాంతంలోని చిట్టచివర మండలమైన కోడూరు మండలానికి సాగు, తాగునీరు, రహదారి నిర్మాణాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోడూరు మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉల్లి శేషగిరిరావు ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కోడూరు మండల టిడిపి నాయకులతో కలసి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రైతాంగానికి సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కానీ ,నీటిపారుదల శాఖ మంత్రి కానీ, స్థానిక ఎమ్మెల్యే కానీ అంటి అంటున్నట్టుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీన అవనిగడ్డ నియోజకవర్గం ప్రజలకు సీఎం జగన్ ఇచ్చిన హామీలు గాలికి వదిలేయడంతో మోస కోరి జగన్, దగా కోరి ఎమ్మెల్యే అనే ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, కోడూరు మండలం టిడిపి మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దామోర్ల వెంకట నారాయణ, తోట లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రజా బ్యాలెట్‌కు స్పందన

ప్రజాశక్తి-ఘంటసాల : విద్యుత్ ఛార్జీల పెంపుదలకు నిరసనగా ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని ఘంటసాలలోని బ్యాంక్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ ట్రూఆప్ ఛార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని 2022 కేంద్ర విద్యుత్ బిల్లు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభభుత్వ ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ప్రతీ నెల వంట గ్యాస్ లాగానే కరెంట్ ఛార్జీలు పెంచటానికి ఆదేశాలిచ్చిందన్నారు. కరెంట్ బిల్లులే కాకుండా ఫిక్స్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 364 మంది స్వచ్ఛందంగా ఓటు వేయగా 362 మంది విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ప్రజా బ్యాలెట్ లో తమ అభిప్రాయాలు రాసి వేసారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు యద్దనపూడి మదు, మేడంకి వెంకటేశ్వరరావు, మల్లంపల్లి హేమాద్రిన, లంకపల్లి సత్యం, గొరుముచ్చు వెంకటేశ్వరరావు, భలే రమేష్, సీపీఐ నాయకులు కోదాటి నాగయ్య, నల్లమోలు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామాలలో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 15 నుండి జరుగు దసరా శరన్న వరాత్రి మహోత్సవ ములకు ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కు ఆహ్వాన పత్రికను ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు శనివారం అందజేశారు. దసరా మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ఆదివారం శ్రీ అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తారని తెలిపారు. అమ్మవారికి సహస్ర నామార్చన, అతి ప్రతిష్టాపన, శ్రీ లక్ష్మి గణపతి సాహిత వనగ్రహ హవనములు తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

వేగ జ్యూయలర్స్ దసరా, దీపావళి ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని వేగ జ్యూయలర్స్ దసరా, దీపావళి పండుగ సందర్భంగా ఖాతాదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు సంస్థ అధినేతలు వనమా నవీన్, వనమా సుధాకర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని వేగ జ్యూయలర్స్‌లో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆఫర్లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేగ జ్యూయలర్స్ ప్రారంభించిన నాటి నుండి ఎంతో విశ్వాసంతో తమను ఆదరిస్తున్న ఖాతాదారులకు పండుగల సందర్భంగా ప్రత్యేక రాయితీలు కల్పించడం తమ బాధ్యత అన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 15వ తేదీ నుండి నవంబరు 13వ తేదీ వరకు తమ షోరూమ్‌లో అందిస్తున్నామని తెలిపారు. వజ్రాభరణాలుపైన క్యారట్ ధరను కేవలం రు. 55,999 ఛార్జి చేస్తున్నామన్నారు. పోల్కీ ఆభరణాలపైన ఎలాంటి మేకింగ్ ఛార్జీలు , తరుగు తీసుకోమని తెలిపారు.

పండగపూట విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తోపాటు సంతోష్, వల్లమల నాగచైతన్య స్నానం చేసేందుకు కెఇబి కెనాల్‌లోకి దిగారు. అయితే కాల్వలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో భరత్, సిద్ధార్థ కొట్టుపోయారు. నాగచైతన్య, సంతోష్ ప్రమాదం నుండి బయటపడ్డారు. ప్రమాదం నుండి బయటపడిన బాలురు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అగ్నిమాపక, పోలీసు సిబ్బందికి విషయం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని గల్లంతైన వారి కోసం గాలించారు. కొందరు యువకులు కాల్వలోకి దిగి గాలింపు చేపట్టారు. సిద్ధార్థ మతదేహం లభించింది. భారత్ ఆచూకీ లభించలేదు. సిద్ధార్థ మతదేహాన్ని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. సింహాద్రి కాలనీకి చెందిన ఆవుల నారాయణ, ధనలక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం కాగా, ఇద్దకు కుమార్తెలతోపాటు సిద్ధార్థ ఒక్కడే కుమారుడు ఉన్నారు. ఆ బాలుడు అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. మరో బాలుడు వల్లమల భరత్ తల్లి గతంలోనే మరణించారు. తండ్రి ఎక్కడున్నాడో జాడ తెలియదు. దీంతో నాయనమ్మ గోపమ్మ అతడిని చేరదీసి పెంచుతున్నట్లు బంధువులు తెలిపారు. భరత్ బాపట్ల జిల్లా భట్టిప్రోలులోని ప్రభుత్వ వసతి గహంలో చేరి ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులు కావడంతో శుక్రవారం రాత్రి నాయనమ్మ వద్దకు వచ్చాడు. ఈ సంఘటనతో మండలి నగర్, సింహాద్రి కాలనీల్లో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. బాలుర కుటుంబ సభ్యుల రోదనులతో ఆ ప్రాంతం తీవ్ర విషాదం నెలకొంది.

ఎంఎల్ఎ రమేష్ బాబు పరామర్శ

ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఉన్న సిద్ధార్థ మతదేహాన్ని అవనిగడ్డ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు, జడ్‌పిటిసి సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ సందర్శించారు. ఎపి సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు కూడా బాలుడి మతదేహాన్ని సందర్శించారు. జనసేన మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు బాధితులను పరామర్శించారు.

నేటి నుండి దసరా ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రులు ప్రారంభమై 23వ తేదీ విజయదశమి రోజున పూర్ణాహుతితో ముగుస్తాయి. దుర్గమ్మకు శనివారం రాత్రి ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించడంతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆచారంగా వస్తున్న వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లోని రావి చెట్టుకు సిపి కాంతి రాణా టాటా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలతో దుర్గమ్మ ఆలయానికి చేరుకుని దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి సారెను తీసుకువెళ్లిన సిపి దంపతులకు దుర్గగుడి ఇఒ కెఎస్ రామారావు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆహ్వానం పలికారు. వేద పండితుల నడుమ పూజలు జరిపి పట్టు వస్త్రాలను సమర్పించారు. దీంతో దసరా ఉత్సవాలు ప్రారంభయ్యాయి. ఈ కార్యక్రమంలో డిసిపి విశాల్ గున్ని,వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9 గంటల నుండి దర్శనం

మొదటి రోజు ఆదివారం ఉదయం పూజల అనంతరం 9 గంటల నుండి దుర్గమ్మ దర్శనం ప్రారంభమవుతుంది. ప్రతిరోజూ తెల్లవారుజాము 3 నుండి రాత్రి 10.30 గంటల వరకూ దర్శనానికి అనుమతిస్తారు.

మూడు క్యూ లైన్లు ఏర్పాటు

వినాయకుని గుడి వద్ద నుండి మూడు క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఉచిత క్యూ లైను, రూ.100, రూ.300 క్యూ లైన్లుగా ఏర్పాటు చేశారు. అరగంటలో దర్శనం అయ్యేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు దేవాలయ అధికారులు చెబుతున్నారు.

మూడు ప్రాంతాల్లో కేశఖండన శాలలు

కృష్ణవేణి ఘాట్, దుర్గాఘాట్, భవానీఘాట్ ప్రాంతాల్లో తాత్కాలిక కేశఖండన శాలలు ఏర్పాటు చేశారు. కృష్ణవేణి ఘాట్ ఎదుట ఉన్న ఇరిగేషన్ స్థలంలో టెంట్లు వేసి వీటిని సిద్ధం చేశారు. మొక్కులు తీర్చుకున్న వారు ఘాట్లలో ఏర్పాటుచేసిన షవర్ల వద్ద స్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయా ప్రాంతాల్లోనే విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

కనకదుర్గానగర్లో పది ప్రసాదాల కౌంటర్లు

కనకదుర్గా నగర్‌లో సుమారు 10 ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేశారు. 20 లక్షల వరకూ లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నారు. మహామండపం బయట అన్నదానం ఏర్పాట్లు కూడా జరిగాయి.

బందోబస్తులో 3 వేల మంది పోలీసులు

రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 3 వేల మంది పోలీసు సిబ్బంది ఉత్సవాల బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.

కొండ రాళ్లు పడిన ప్రాంతం మూసివేత

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారి కేశఖండన శాఖ సమీపంలో కొండ చరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. దీంతో ఆ మార్గాన్ని మూసివేశారు. ప్రతి సంవత్సరం కొండ చరియలు విరిగిపడిన ప్రాంతంవైపు నుండి క్యూలైన్లు వెళ్లేవి. అయితే ఇప్పుడు రోడ్డుకు మరో పక్కన నది వైపు గుండా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అంతేగాక ఉత్సవాల తొమ్మిది రోజులు కూడా దుర్గగుడి వైపునకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. విద్యాధరపురం కుమ్మరిపాలెం వద్ద రోడ్డును మూసివేశారు. వన్‌టౌన్ నుంచి వచ్చే వాహనాలు కూడా రాకుండా డివైడర్లు ఏర్పాటు చేశారు. దీంతో హైదరాబాద్ నుండి భవానీపురం మీదుగా వచ్చే ప్రతి వాహనం ఆదివారం నుండి కనకదుర్గ ఫ్లైఓవర్ మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. అలాగే మరికొన్ని వాహనాలు, లారీలు చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్, మిల్క్ ఫ్యాక్టరీ మీదుగా వన్‌టౌన్ చేరుకోవాల్సి ఉంటుంది.

పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులను క్యూలో పంపుతున్న పోలీసు సిబ్బంది

ఎస్ఐ అభ్యర్థుల తొలిరోజు పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్ : ఏలూరు రేంజ్ పరిధిలో ఎస్ఐ అభ్యర్థుల రాత పరీక్ష మొదటి రోజు శనివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 4162 మంది అభ్యర్థులకుగాను ఉదయం పరీక్షకు 52 మంది, మధ్యాహ్నం పరీక్షకు 53 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 8 గంటలకే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం ప్రారంభించారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభ సమయానికే ప్రతి అభ్యర్థినీ పోలీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేసి మరీ తనిఖీలు నిర్వహించారు. హాల్ టికెట్‌తోపాటు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం పరీక్ష 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, రెండో పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ నిర్వహించారు. ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్‌కుమార్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయనతోపాటు ఏలూరు జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి, కృష్ణాజిల్లా ఎస్‌పి జాషువా, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పి శ్రీధర్, ఏలూరు అదనపు ఎస్‌పి ఎంజెవి.భాస్కరరావు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును పర్యవేక్షించారు.

పర్యవేక్షిస్తున్న కృష్ణాజిల్లా ఎస్‌పి జాషువా

ఆందోళనకరంగా డ్రాపవుట్స్

ఎన్టీఆర్ జిల్లాలో 1741 మంది గుర్తింపు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఆడుతూ పాడుతూ చదువుకోవలసిన వయసులో పిల్లలు మధ్యలో మానేసి చదువుకు దూరమవుతుండటం ఆందోళనకరంగా మారింది. ముందుగానే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య తక్కువగా ఉంటోందని విమర్శలు ఉన్న నేపథ్యంలో చేరిన వారిని కూడా కాపాడుకోవడంలో విద్యా శాఖ అధికారులు వైఫల్యం చెందారని ఆక్షేపణలు వినిపిస్తున్నాయి. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం ఉన్నా బడులు మానేస్తున్న వారిని ఆపేందుకు చర్యలు చేపట్ట లేక పోతున్నారు. దీంతో 2023-24 విద్యా సంవత్సరం ఎన్టీఆర్ జిల్లాలో విద్యార్థులు పెద్ద ఎత్తున డ్రాప్ అవుట్స్ మారారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 1741 మంది చదువు మానేసి పాఠశాలల నుంచి వెళ్లి పోయారు. అమ్మ ఒడి, మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యా కానుక, మనబడి నాడు నేడు వంటి పథకాలు అమలు చేస్తున్నా బడి మానేస్తున్న వారి సంఖ్య గణనీయంగా ఉండటం గమనార్హం. డ్రాప్ అవుట్స్‌గా మారిన వారిలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న వారు ఉన్నారు. వీరిలో హైస్కూల్ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నట్లు సమాచారం. మరో వైపు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలో మానేసిన వారి సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. మరి ముఖ్యంగా విజయవాడ అర్బన్‌తో పాటు విజయవాడ రూరల్‌లో అధిక సంఖ్యలో బడి మానేసిన వారు ఉన్నారు. విజయవాడ రూరల్‌లో 188 మంది చదువుకు ఫుల్ స్టాప్ పెట్టగా, విజయవాడ అర్బన్‌లో వీరి సంఖ్య వెయ్యి దాటింది. ఇప్పటి వరకు 1051 మంది పాఠశాలలకు దూరమయ్యారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 948 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో ఈ ఏడాది 1.12లక్షల మంది ఎన్‌రోల్‌మెంట్ చేయించుకున్నారు. విజయవాడ రూరల్‌లో 40 గవర్నమెంట్ స్కూళ్లు ఉన్నాయి. వీటిల్లో 8033 మంది ప్రవేశాలు పొందారు. విజయవాడ అర్బన్‌లో 154 పాఠశాలలు ఉంటే 35904 మంది అడ్మిషన్లు తీసుకున్నారు. జిల్లా యంత్రాంగం కొలువు దీరిన విజయవాడ నగర ప్రాంతంలోనే బడి మానేస్తున్న వారి సంఖ్య అధికంగా ఉండటం శోచనీయం. మరో వైపు డ్రాప్ అవుట్స్ సంఖ్య మండలాల వారీగా చూస్తే జికొండూరులో తక్కువ సంఖ్యలో ఉంది. ఈ మండలంలో ఐదుగురు బడి మానేశారు. విజయవాడ రూరల్, విజయవాడ అర్బన్ తర్వాత అధికంగా గంపలగూడెం మండలంలో 51, తిరువూరులో 55, వత్సవాయిలో 53, వీరుల్లపాడులో 51 చొప్పున బడి మానేసిన వారు ఉన్నారు. ఇలా డ్రాప్ అవుట్‌లుగా మారిన వారు బాల్య వివాహాలకు గురయ్యే ప్రమాదం ఉందనే ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే డ్రాప్ అవుట్స్‌ను తిరిగి బడిలో చేర్చేందుకు మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు వేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఎంపిడిఓల ఆధ్వర్యంలో ఎంఇఓలు, గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులు, వలంటీర్లు బడి మానేసిన వారిని గుర్తించి పాఠశాలలకు పంపేందుకు చర్యలు తీసుకున్న చెబుతున్నారు.

మండలం పేరు	డ్రాపవుట్స్
చందర్లపాడు	42
జి కొండూరు	5
గంపలగూడెం	51
ఇబ్రహీంపట్నం	38
జగ్గయ్యపేట	41
కంచికచర్ల	44
మైలవరం	22
నందిగామ	26
పెనుగంచిప్రోలు	19
రెడ్డిగూడెం	12
తిరువూరు	55
వత్సవాయి	53
వీరుల్లపాడు	51
విజయవాడ రూరల్	188
విజయవాడ అర్బన్	1051
విస్సన్నపేట	43
మొత్తం	1741

పేరు మార్పు

నా పెళ్లి కాకముందు నా పేరు **మోకా నాగలక్ష్మి.** నా 7వ తరగతి స్టడీ సర్టిఫికెట్ పై కూడా **మోకా నాగలక్ష్మి** అని ఉన్నది. నాకు పెళ్లి అయిన తర్వాత **తమ్ము లక్ష్మి** గా మార్చుకున్నాను. నా ఆధార్‌కార్డు, రేషన్ కార్డులపై **తమ్ము లక్ష్మి** అని ఉంటుంది. కనుక నా పేరు **తమ్ము లక్ష్మి** గా తెలియపరుచున్నాను.

ఇట్లు,
తమ్ము లక్ష్మి , భర్త: తమ్ము రమేష్
వాలంక గ్రామం, కృత్తివెన్ను మండలం,
కృష్ణాజిల్లా.

NOTICE
IN THE COURT OF THE HON□BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.NO: 170 /2015

Between:
A.P. Capital Region Development Authority (CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada
□.Appellant
And
T.Sarada Valli & Others □..Respondents
To,
R-3: B.Ravindra Nath, S/o.Somaiah, R/o.Door No:23-10/1-5, Dakshanyam Vari Street, Satyanarayana Puram,Vijayawada.

పై నెంబరు అప్పీలు దావాలో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:31-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:31-10-2023

పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
ఆదివారం 15 అక్టోబర్ 2023

కొవ్వొత్తులతో టిడిపి ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్మోహనరెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని గన్నవరం టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దావాజీ గూడెం గ్రామంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు భవిత కల్పించాలనే ఉద్దేశ్యంతో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మందికి శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పించారని, ఈరోజు వారంతా కూడా లక్షల రూపాయలు వేతనాలు తీసుకుంటూ సంతోషంతో ఉంటే, రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించిన చంద్రబాబు ను మాత్రం స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతి జరిగిందంటూ నిరాధారమైన ఆరోపణలతో జగన్మోహనరెడ్డి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గూడవల్లి ప్రసాద్, కారంపూడి సాంబశివరావు, గ్రామ కార్యదర్శి నాగరాజు, మిల్క్ అద్యక్షులు గొంది నరేంద్ర, దొరబాబు, జాన్ని, గోంది శివ, మాజీ గ్రామ అధ్యక్షులు టాగూర్, అంగన్వాడీ కంభంపాటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసి 36 రోజులు కావస్తుందని ఆయన ఆరోగ్య పరిస్థితుల దష్ట్యా ఆందోళన నెలకొన డంతో తక్షణమే ఆయనను ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి మెరుగైన వైద్యం అందించాలని టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి చంద్ర వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చంద్ర బాబుకు గత కొన్ని ఏళ్లుగా ఆరోగ్య పరిస్థితులు బాగో లేదని ఒక అక్రమ కేసులో ఇరికించి ఆయనను ఇబ్బం దులకు గురి చేయడం ప్రభుత్వానికి సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, దాసి దేవదర్శనం, యా సం చిట్టి బాబు, మాచవరపు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** టిడిపి రాష్ట్రపార్టీ అదేశాల మేరకు శనివారం టిడిపి అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రావి వెకంటేశ్వరావు నేతృతంలో స్థానిక 16వ వార్డు ద్రోణాదులవారి వీధిలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, క్లస్టర్ 5 ఇంచార్జ్ ముళ్ళపూడి రమేష్, యూనిట్ ఇంచార్జ్ యార్లగడ్డ సుధారాణి, వార్డు ఇంచార్జ్ తమ్మిశెట్టి కనకారావు పాల్గొన్నారు.

గుడివాడలో...

అవనిగడ్డలో మాట్లాడుతున్న నాయకులు

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

వికలాంగునికి ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండల పరిధిలోని చిట్టిపాలెం గ్రామానికి చెందిన ఉప్పల శ్రీనివాస్కు రూ.5000 వేల నగదును జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకష్ణ శనివారం అందజేశారు. ఇటీవల ప్రమాదంలో కాలును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శ్రీనివాస్కు వైద్య ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేశామని బండి రామకృష్ణ తెలిపారు. దాతలు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధితునికి సహకారం అందించాలని రామకష్ణ పిలుపునిచ్చారు జనసేన పార్టీ నాయ కులు గడ్డంరాజు, కర్రి మహేష్, మహమ్మద్ సమీర్,తోట రాజేష్,హర్షసాయి గణేష్ పాల్గొన్నారు.

విమానాశ్రయంలో లోకేష్ కు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : ఢిల్లీ నుండి ఎయిర్ ఇండియా విమానంలో శనివారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడ నుండి రోడ్ మార్గంలో రాజమండ్రి బయల్దేరి వెళ్లారు.

మహనీయుల జీవిత చరిత్రలు విద్యార్థులకు స్ఫూర్తి

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్: మహనీ యులు జీవిత చరిత్రలతో వారి పోరాటాలు, విశిష్టతను నేటితరం విద్యార్థు లకు తెలియజేయాలని ఉద్దేశంతో విద్యాలయ ఆవరణలో మహనీయులు చిత్రపటాలను ఆవిష్కరిం చడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు.వేలేరు జవహర్ నవోదయ విద్యాలయం ఆవరణలోని గోడలకు మహాత్మాగాంధీ, జవహర్లాల్ నెహ్రూ, నేతాజీ, రాణీరుద్రమదేవి తదితర మహనీయుల చిత్రపటాలను ఆర్టర్ సంజయ్ కుమార్ సహకారంతో విద్యార్థులే స్వయంగా వేశారు. శాంతి, సహనంతో జీవించడం, మానవత్వం, పెద్దల ఎడ సమాజం పట్ల బాధ్యతతో మెలగడంతోపాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందిం చేందుకు విద్యార్థులతో కలిసి ఈ వినూత్న కార్యక్రమాన్ని రూపొందిం చడం జరిగిందని వారు తెలిపారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి హనుమాన్జంక్షన్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో ఆదిత్య బదరుల విద్యాలయానికి నిత్యావసరాలు శనివారం అంద జేశారు. బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన కీర్తిశేషులు గరికపాటి ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా భార్య వెంకటలక్ష్మి ,కుమారుడు అనిల్ కుమార్ ఆదిత్య ప్రిన్సిపల్ ఆకుల వెంకటరమణకు 25 కిలోల బియ్యం , 4 కిలోల కంది పప్పు, 4 కిలోల మంచి నూనె మానవత జిల్లా కోశాధికారి వడ్డి రాజేశ్వరరావు ద్వారా అందజేశారు. మానవత సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మారు బోయిన కోటేశ్వరరావు, మానవతా అధ్యక్షులు కూరెళ్ల సుబ్బాచారి, కార్యదర్శి కళ్ళేపల్లి నారాయణరావు పాల్గొన్నారు

దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ భాస్కరరావు మృతి

ప్రజాశక్తి - వన్టౌన్ : దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బుద్ధా వారి గుడి మాజీ చైర్మన్ బొట్ట భాస్కరరావు (56) శనివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న పలువురు రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భాస్కరరావు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి బాధాకరమని, ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. పాతబస్తీలో బ్రాహ్మణ వీధి వద్దనున్న ఆయన స్వగృహం నుంచి ఆదివారం అంతిమయాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియచేశారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, లీగల్ విభాగం ప్రతినిధి చొక్కర దుర్గాప్రసాద్, పాతబస్తీ అభివృద్ధి పోరాట సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరహరిశెట్టి శ్రీహరి, కొణిజేటి రమేష్ తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

భాస్కరరావు (ఫైల్)

బాల్యవివాహాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని గుడివాడ రూరల్ సీఐ కె. ఏసుబాబు కోరారు. స్థానిక పాలిటెక్నిక్ లో ఆడపిల్లల బాల్య వివాహాలపై గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ సర్కిల్ సీఐ కె ఏసుబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి బాల్య వివాహాలు సమాచారము, సమాజంలో దురాచారాలు, ర్యాగింగ్ చట్టాలు మరియు శిక్షలు వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఒత్తిళ్ల వల్ల మరియు అపోహల వలన చిన్న వయసులో వివాహం చేసుకున్న ఆడపిల్లలు ఆరోగ్య సమస్యలను మరియు సామాజికంగా అనేకమైన సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఆడపిల్లలు తప్పని సరిగా 18 సంవత్సరాలు వయస్సు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని అలా లేని పక్షంలో ఆ వివాహాలు జరిపిన వారు ఎవరైనా శిక్షార్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి, ఏఎస్ఐ జొన్నలగడ్డ శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ కుర్మా కోటేశ్వరరావు తండ్రి కుర్మా నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వారి కుటుంబసభ్యులను శనివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటుగా తెలుగుదేశం పార్టీ కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మద్దూరి కాంతారావు, అద్దంకి పాండురంగారావు తదితరులు ఉన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి పంచాయతీ శివారు రావి వారిపాలెం గ్రామానికి చెందిన మోపిదేవి వెంకటేశ్వరరావు (దేవస్థానం ఉద్యోగి) హార్ట్ ఎటాక్తో గత ఆదివారం మృతిచెందారు. శనివారం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఈవో నల్లం సూర్య చక్రధరరావు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఆయనతోపాటు దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక 32 వ డివిజన్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. పండుగ వాతావరణంలో సాగింది. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణితో కలిసి రామలింగేశ్వర పేటలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు విస్తృతంగా పర్యటించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు తమ ధృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రతి ఇంటికి యూజీడీ కనెక్షన్ తప్పనిసరి అని.. ఆ దిశగా ఇళ్ల యజమానులకు అవగాహన కల్పించాలని వీఎంసీ సిబ్బందిని ఆదేశించారు. గత పాలకుల్లా కాకి లెక్కలు చెప్పడం తమకు చేతకాదని.. చేసిన అభివద్ధిని అణా పైసలతో సహా ప్రజలకు వివరిస్తామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గ పరిధిలో ముగిసిన వెంటనే.. సెంట్రల్ ప్రగతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు. బూటకపు మాటలు, దొంగ లెక్కలు చెబుతున్న టీడీపీ నాయకులు, ధైర్యముంటే బహిరంగ చర్చకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండె సుందర్ పాల్, ఒగ్గు గవాస్కర్ పాల్గొన్నారు.

పాముకాటుకు నాటువైద్యం వద్దు

- అవనిగడ్డ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ ఎం.జయకుమార్

ప్రజాశక్తి-అవనిగడ్డ : పాము కాటుకు ఎలాంటి నాటు వైద్యం పనిచేయదనీ, ఆలస్యం చేయకుండా ఆసుపత్రు లకు తీసుకెళ్తే ఎలాంటి ప్రాణాపాయం ఉండబోదని అవనిగడ్డ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ ఎం.జయకుమార్ చెప్పారు.శనివారం ఆయన మాట్లాడుతూ పాముకాటుకు గురైన తర్వాత వెంటనే గంటలోపు ప్రాథమిక్యం అందించాలని కోరారు. నాటువైద్యం పేరిట ఆలస్యం చేస్తే ఒంట్లోకి విషం ప్రవేశించి ప్రమాదకరమైనవైతే చనిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. పాముల్లో అన్నీ ప్రమాదకరమైనవి కావనీ, నాగు, కట్ల పాములు ప్రమాదకమైననీ, వీటి కాటుకు గురైతే ప్రాణాపాయం కూడా ఉంటుందన్నారు. విషం శరీరంలోకి పాకకుండా నియం త్రించే ఏర్పాట్లు చేయొచ్చు న్నారు. కాటు వేసింది ప్రమాదక మైందా? కాదా? అనేది రోగి లక్షణాలను బట్టి ఇట్టే తెలుసుకోవ చ్చున న్నారు. సంఘటన జరిగిన తర్వాత ఆలస్యం చేయకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఏటేటా ఖరీఫ్, రబీ సీజన్లలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పాముకాటు బాధితులు రోజురోజుకూ వందల్లో పెరిగిపోతున్నారన్నారు. నాగు పాము చాలా పెద్దదని, దాని విషం అన్నింటికంటే ప్రమాదకరమైనదని చాలామంది అనుకుంటారనీ, దానికంటే కట్ల పాము ప్రమాదకమైందన్నారు. నాగుపాము కంటే సైజులో చాలా చిన్నదైనా దరిదాపుగా 16 రెట్లు విషయం ఎక్కువగా ఉంటుందన్నారు. కట్ల పాము కాటులో ఇంకొక ప్రమాదం కూడా దాగుందన్నారు. పెద్దగా నొప్పి లేకపోవడం గమనించాలన్నారు. పాము కంటే తేలు ప్రమాదకరమైందన్నారు. ఎందుకంటే పాము విషానికి విరుగుడు మందుందన్నారు. తేలు విషానికి మందులేదన్నారు. ఆలస్యం చేయకూడదనీ, ప్రాథమిక వైద్యం చాలా ముఖ్యమన్నారు. తేలు కుట్టినప్పుడు వచ్చే నొప్పిని తగ్గించుకోవడం అందులో ప్రధానమన్నారు. పాముకాటైనా, తేలు కుట్టినా పిహెచ్సిలలో ప్రాథమిక వైద్యం, ఆ తర్వాత ఆసుపత్రుల్లో డాక్టర్ ద్వారానే మిగిలిన వైద్యం చేయించుకోవాలన్నారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి కొట్టు తదితరులు

ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకూ ఇంద్రకీలాద్రిపై జరుగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే యాత్రికులు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు డిప్యూటీ సిఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. శ్రీ దేవినవరాత్రుల సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారు నిర్వహించే దసర మహోత్సవాల్లో శ్రీ కనక దుర్గమ్మ దర్శ నానికి వచ్చే భక్తుల కు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా దుర్గగుడి పరిసర ప్రాంతాలను పున్నమి ఘాట్, పార్కింగ్ ఏరియా, శానిటేషన్, క్యూలైన్, ఇతర వసతి ఏర్పాట్లను డిప్యూటీ సియం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మరియు ఇతర ప్రజా ప్రతినిధులతో, వివిధ విభాగాల అధికారులతో కలిసి శనివారం పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా తగిన సూచనలను చేశారు. పక్క రాష్ట్రం నుండి వచ్చే వారికి కూడా అన్ని సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, ఈఓ రామారావు , ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబా బు, పాలక మండలి సభ్యులు బుద్ధా రాంబా బు, కట్టా సత్తయ్య, కేసరి కష్ణా రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు కోకొల్లలు వీధి వీధికీ ఓ ప్రత్యేక సమస్య...

'సిపిఎం ప్రజాపోరు పాదయాత్ర'లో వెలుగులోకి

సెంట్రల్ నియోజకవర్గంలో ఎనిమిది రోజులపాటు జరిగిన సిపిఎం 'ప్రజాపోరు పాదయాత్ర' శనివారంతో ముగిసింది. ఈనెల 7న ప్రారంభమైన పాదయాత్ర నియోజకవర్గం పరిధిలోని 21 డివిజన్లలో సాగింది. ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు నేతృత్వంలో పార్టీశ్రేణులు వీధివీధిలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రత్యేకంగా నమోదు చేసుకుని పార్టీ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల వద్దకు వెళ్లి మాట్లాడుతూ మధ్యమధ్యలో సభలు, సమావేశాలు నిర్వహించారు. ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తూ సాగిన ఈ పాదయాత్రలో అనేక సమస్యలు వెలుగు చూశాయి. రోజుకు రెండు మూడు డివిజన్లలో పాదయాత్ర సాగింది. ప్రతిరోజూ నిర్దేశించుకున్న సమయానికి అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా జరిగిన ఈ పాదయాత్రలో నేతలు, కార్యకర్తలకు ప్రజల వద్ద నుంచి అనేక విషయాలు, అనుభవాలు వచ్చాయి. ఈ కార్యక్రమం కొనసాగింపులో భాగంగా ఆయా ప్రాంతాల్లో ఆదివారం సంతకాల సేకరణ జరిపి, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో ప్రజలను కలుపుకొని కలెక్టర్‌కు, విఎంసి కమిషనర్‌కు సమర్పించాలని నిర్ణయించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రూపాల్లో మోపుతున్న విద్యుత్ ఛార్జీలు, జిఎస్‌టి భారాలతోపాటు అధిక ధరలు, విఎంసి మోపుతున్న చెత్త పన్ను, ఆస్తి పన్ను, ఇతర అనేక పన్నులభారాలతో పాటు, నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అధ్వానంగా ఉన్న రోడ్లు, డ్రైనేజి, యుజిడి వ్యవస్థలతో ప్రజలు పడుతున్న అనేక ఇబ్బందులను నేతలు తెలుసుకున్నారు. చెత్త పన్ను చెల్లించలేదని పింఛన్ నిలుపుదల చేయడం, కాల్వగట్లపై నివాసముంటున్న వారికి వంద గజాల స్థలం ఉందనే పేరుతో చేయూత నిలిపివేయడం, అర్హులైనా 60 ఏళ్ల వయస్సు ఉన్న వృద్ధులకు ఇళ్లు మంజూరు చేయకపోవడం, విద్యుత్ వినియోగానికి– పథకాలకు లింక్ పెట్టి నిలుపుదల చేయడం, దళితవాడల్లో కాకుండా వేరే చోట ఉంటున్నారనే పేరుతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ఎస్‌సిలకు దూరం చేయడం ఇలా అనేక రూపాల్లో పథకాలు పేదలకు దూరమవుతున్నాయని సిపిఎం నేతల పరిశీలనలో వెల్లడయ్యాయి. సెంట్రల్ నియోజకవర్గంలో నివాసం ఉంటున్న వేలాది మంది పేదలకు నున్న, కొండపావులూరు, రాజధాని ప్రాంతంలోని పలు గ్రామాల పరిధిలో ఇళ్ల స్థలాలు మంజూరైనట్లు చేతికి కాగితాలు ఇచ్చారే తప్ప..స్థలాలు ఎక్కడ ఉన్నాయో చూపడంగానీ, ఇవ్వడంగానీ లేదు. నేతలు, ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో యధేచ్ఛగా కబ్జాకు గురవుతున్న విఎంసి స్థలాలను అధికారులు కాపాడలేకపోతున్నారు. 57 ఎకరాల డిస్నీ ల్యాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించకపోగా, దానిలో కబేళా ఏర్పాటుకు ప్రయత్నించడంపై ప్రజల నుండి విమర్శలు వచ్చాయి. పాతరాజీవ్‌కాలనీ, గిరిపురం, కస్తూర్బాయిపేట తదితర ప్రాంతాల్లో దశాబ్దాల నుండి నివసిస్తున్న వారికి పట్టాలున్నా వాటిని రిజిస్ట్రేషన్ చేయడంలేదని ఆ ప్రాంత ప్రజలు వివరించారు. సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్, 13 ఏళ్ల నుంచి శిలాఫలకానికే పరిమితమైన గుణదల ఫ్లైఓవర్, మధురానగర్, వాంబేకాలనీ ఆర్‌యుబిల నిర్మాణ సమస్యలను ప్రజలు పాదయాత్ర దృష్టికి తెచ్చారు. మురికివాడలు, కాల్వ కట్టలు, కొండ ప్రాంతాలు మురికికూపాలుగా తయారై దోమల ఉధృతికి, విషజ్వరాలు ప్రబలేందుకు కారణమవుతున్నాయి. ఇలా అనేక సమస్యలను ప్రజలు సిపిఎం పాదయాత్ర దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు వీటి పరిష్కారానికి ఉద్యమించేందుకు సిపిఎం శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి.

వీక్షణం

- విహెచ్.రాజు

హామీ నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : దసరా బోనస్ ను వెయ్యి రూపాయలకు పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదే శ్ సివిల్ సప్లై ముఠా కార్మికుల యూనియన్ (సిఐటి యు) ఆధ్వర్యంలో తిరువూరు సివిల్ సప్లై గోడౌన్ ఇన్ ఛ్జికి కార్మికులు శనివారం వినతిపత్రం చేశారు. దసరా బోనస్ 2022లో రూ.6000 ఇచ్చిన ప్రభుత్వం 2023 దసరా కు రూ.1000 పెంచి ఇస్తామని చెప్పిందని కానీ అధికారులు యూనియన్ రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపి వెయ్యి రూపాయలు ఇవ్వలేము, స్వీట్లు కింద ఇచ్చే రూ.1200 ను రూ.1300 ఇస్తామని చెప్పటం కార్మికులను మోసం చేయడమేనని సివిల్ సప్లై నాయ కులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎం.రాము, ఇజ్రాయిల్, బి. రమేష్ పాల్గొన్నారు

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి పశ్చిమ నాయకులు ఎంఎస్.బేగ్ తదితరులు, 50వ డివిజన్ నందు ఇంటింటికి కరపత్రాల పంపిణ,ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులో నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవ దత్తు అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చావా సతీష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.